GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం

విశాఖపట్నం

## అసిఫా కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

## గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ర్యాలీ

చిన్నారి బాలిక అసిఫా పై దారుణ అత్యాచారానికి పాల్పడి కిరాతకంగా హత్య చేసిన నిందితులపై కఠిన చట్టాలని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో గురువారం తేది:19-04-2018న నగరంలో భారీ ర్యాలీని నిర్వహించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట గల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద విద్యార్థుల ర్యాలీని గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ కె.శివరామకృష్ణ ప్రారంభించారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని శిక్షించడానికి కఠిన చట్టాలు తేవాలని ఆయన అభిప్రాయపడ్డారు.దేశంలో స్త్రీలకు రక్షణ కల్పించాలి - అసిఫా హంతకులను శిక్షించాలని, నినాదాలు చేశారు. కార్యక్రమంలో గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వీరేశ్వర స్వామి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, ప్రోగ్రమ్ ఆఫీసర్లు మహ్మద్ కె.ఎమ్.చిస్టి, డాక్టర్ బి. సూరిబాబు నాయక్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

తేది: 19-04-2018,
విశాఖపట్నం.

పత్రికా సంబంధాల అధికారి
గీతం విశ్వవిద్యాలయం